80వ స్వాతంత్ర్య
దినోత్సవ
శుభాకాంక్షలు





# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 305 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 15-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు




## ఆ భూములను.. 22ఏ నుంచి తొలగిస్తాం

**- జిల్లా కలెక్టర్లకు, రిజిస్ట్రార్లకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం - నేడు రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ - క్యాబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన పొంగులేటి**

**హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్):** వివాదాల్లేని ఆస్తులు/భూములు నిషేధిత జాబితా (22ఏ)లో ఉంటే.. వాటిని యుద్ధప్రాతిపదికన తొలగించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు, రిజిస్ట్రార్‌లకు ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ భూములు/స్థలాలు కాకపోతే, ఆ భూములపై న్యాయస్థానాల్లో వివాదాలు లేకపోతే.. వాటిని నిరభ్యంతరంగా రిజిస్ట్రేషన్ కార్యకలాపాలకు అనుమతించాల్సిందిగా నిర్దేశించామన్నారు. ఒక్క అంగుళం భూమి కూడా ఎక్కడికీ పోదని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. 22ఏ జాబితాకు సంబంధించి ఏదైనా అంశం మీడియా దృష్టికి వస్తే.. తన నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించాలని, గంటలోపే స్పందిస్తానని అన్నారు. ఇప్పటికే కోర్ ఏరియా పరిధిలోని 46 మంది సబ్ రిజిస్ట్రార్‌లను ఆదేశాలు ఇచ్చామన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ రఘురాంరెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ, క్యూర్ పరిధిలో ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చడం, సన్నవడ్లకు బోనస్ వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పంద్రాగస్టు రోజు మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ చేపట్టాలని మంత్రివర్గ సమావేశం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 3.43 లక్షల కుటుంబాలకు ఏకకాలంలో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గతేడాది డిసెంబరులో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించినట్లుగానే ఈ ఏడాది కూడా డిసెంబరు 7, 8, 9 తేదీల్లో 'తెలంగాణ ఇన్వెస్‌మెంట్ థీమ్'తో సమ్మిట్ 2.0ను నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు వెల్లడించారు. దీనికోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంతులు

4లో

## పారిశ్రామికావసరాలకు తర్వాతి ప్రాధాన్యం: సీఎం

**- జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**



## తాగునీటికే పెద్దపీట!

**అమరావతి, ఆగస్టు 14 (వన్‌నేషన్):** రాష్ట్రంలో నీటి లభ్యత ఆధారంగానే (వాటర్ మూవ్‌మెంట్ ప్లాన్) ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యమివ్వాలని స్పష్టంచేశారు. పారిశ్రామికావసరాలకు ద్వితీయ ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లోటు వర్షపాతం నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లోని నీటి నిల్వలను, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఈ సీజన్‌లో ఆరుతడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో జల వనరుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా ప్రాధాన్య క్రమంలో చేపడుతున్న 36 ప్రాజెక్టుల పురోగతి, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగునీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక జలహారతి కార్యక్రమాల అమలుపై దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఎడమ కాలువ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈసీఆర్ఎఫ్ గ్యాప్-1 ఈసీఆర్ఎఫ్ గ్యాప్-2 పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇటీవల గోదావరికి 14 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా.. ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాజెక్టు పనులు కొనసాగించామని తెలిపారు. డ్యాం సైట్ వద్ద రహదారులతో పాటు డ్యాం నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

వచ్చే ఏడాది మార్చికల్లా విశాఖ వరకూ ఎడమ ప్రధాన కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలన్నారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీరు నింపాలని సూచించారు. పోలవరం కుడి, ఎడమ

4లో

## రైతు బీమా బంద్!

**- నిన్నటితో ముగిసిన రెన్యువల్ గడువు.. ప్రీమియం చెల్లించని ప్రభుత్వం - నవంబరు 19 నుంచి ఇందిరమ్మ బీమా.. రైతులతోపాటు అన్ని కుటుంబాలకూ వర్తింపు!**



**హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్):** రాష్ట్రంలో రైతు బీమా పథకం నిలిచిపోయింది. పట్టాదారులైన రైతులు సహజంగా మరణించినా, ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయినా బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా మొత్తం చెల్లిస్తున్న విషయం తెలిసిందే. ఆగస్టు 14వ తేదీన బీమా రెన్యువల్ కావాల్సి ఉండగా.. ప్రభుత్వం ప్రీమియం చెల్లింపులు నిలిపివేసింది. దీంతో ఇక ఆ పథకం నిలిచిపోయినట్లేనని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. కాగా, రాష్ట్రవ్యాప్తంగా రైతులతోపాటు అన్ని కుటుంబాలకు జీవితబీమాను అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. దీంట్లో భాగంగానే, రైతు బీమా పథకాన్ని నిలిపివేసినట్లు సమాచారం. రాష్ట్రంలో రైతు బీమా పథకం ఎనిమిదేళ్లుగా అమలవుతోంది. ఏటా ఆగస్టు 14వ తేదీన రైతుల తరఫున రాష్ట్ర ప్రభుత్వం ప్రీమియం చెల్లిస్తోంది. ఎల్ఐసీ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. ఎంతో కొంత వ్యవసాయ భూమి ఉండి పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతులను ఈ పథకంలో చేర్చారు. 18-59 ఏళ్ల వయసున్న రైతులు సహజ మరణం చెందినా, ప్రమాదవశాత్తు చనిపోయినా రైతు కుటుంబానికి రూ.5 లక్షలు చెల్లిస్తున్నారు.

## పంద్రాగస్టు వేడుకలకు ముస్తాబైన భారతావని



**న్యూఢిల్లీ, ఆగస్టు 14 (వన్‌నేషన్):** దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భారతావని ముస్తాబైంది. శనివారం పంద్రాగస్టు నేపథ్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోటలో వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఎర్రకోట వేదికగా వరుసగా 13వ సారి ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ జెండా ఎగురవేయనున్నారు. అయితే ఈ ఏడాది జరుగుతున్న వేడుకల్లో మరో ప్రత్యేకత సంతరించుకుంది. దేశ చరిత్రలోనే తొలిసారిగా వందేమాతరం గేయం ఆలాపించనున్నారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రధాని మోదీ జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. మరో వైపు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎర్రకోట పరిసర ప్రాంతాల్లో బహుళ అంచెల భద్రత దళాలను మోహరించారు. అందులో భాగంగా వెయ్యి సీసీ టీవీ కెమెరాలతోపాటు ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అనుమానితులు, నేరగాళ్ల కదలికల దృష్ట్యా భద్రతా సంస్థలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# పలమనేరు లో జిఎస్ఆర్ జ్యువెలరీ ప్రారంభం

**- పలమనేరు లో జిఎస్ఆర్ జ్యువెలరీ ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ప్రముఖ నటులు నిధి అగర్వాల్ మరియు మానస వారణాసి (ఫెమినా మిస్ ఇండియా 2020) చేతుల మీదుగా గొప్ప ప్రారంభం... - పలమనేరు లో సందడి చేసిన సినీతారలు.... - జిఎస్ఆర్ జ్యువెలరీ యాప్ ప్రారంభించిన నిధి అగర్వాల్ - ప్రత్యేకమైన పెళ్ళి ఆభరణాలు - ఆగస్ట్ 14 నుండి 18 వరకు 0% మేకింగ్ ఛార్జెస్, 916 బంగారం తరుగు పై 40% తగ్గింపు మరియు పాత బంగారం మార్పిడి పై ప్రతి గ్రాముకు 150 వరకు ఆదనం**







పలమనేరు, ఆగస్టు 14 (వన్‌నేషన్): ప్రముఖ జ్యువెలరీ సంస్థ జిఎస్ఆర్ (GSR) జ్యువెలరీ, సురేష్ బాబు & సన్స్ నూతన షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించనుంది. ఈ కార్యక్రమానికి సినీ నటి నిధి అగర్వాల్ పాటు ఫెమినా మిస్ ఇండియా 2020 మానస వారణాసి ముఖ్య అతిథులుగా హాజరై తమ చేతుల మీదుగా షోరూమ్‌ను ప్రారంభించారు. బంగారం, వెండి, వజ్రాలు, యాంటిక్ జ్యువెలరీతో పాటు ఆధునిక డిజైన్లలో ప్రత్యేక కలెక్షన్లకు GSR Jewellers ప్రసిద్ధి చెందింది. పలమనేరు లోని లింగాయత్ స్ట్రీట్, న్యూ పెట్, ఎల్.ఎస్. స్ట్రీట్ లో నూతన స్టోర్ ప్రారంభంచేసారు. ఒక ప్రీమియం బ్రాండ్‌గా వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక డిజైనర్ ఆభరణాలను అందిస్తోంది. ఆధునికతతో కూడిన సంప్రదాయ డిజైన్లు, పెళ్లిళ్లు, వధూవరాల వేడుకలు మరయు ప్రత్యేక సందర్భాల కోసం విభిన్న కలెక్షన్లు ఈ స్టోర్‌లో అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా సంస్థ నిర్వహకులు సురేష్ బాబు & సన్స్ మాట్లాడుతూ, "మా వద్ద కొనుగోలు చేసే ప్రతి కస్టమర్‌కు ఇంటివాడిలా అనిపించే అనుభవాన్ని అందించడం మా లక్ష్యం. సంప్రదాయం మరియు నైపుణ్యాన్ని కలిపి అత్యుత్తమ ఆభరణాలను అందించడం మా గర్వకారణం. ముత్యాల నగరం పలమనేరు ప్రజలకు సేవ చేయడానికి మేము ఎంతో ఆసక్తిగా ఉన్నాము"

# మహిళలు తిరిగి ఉద్యోగాల్లో చేరడంపై కొత్త ఆలోచనలను ఆహ్వానిస్తున్న గోద్రెజ్ డీఈఐ ల్యాబ్..

**దేశంలోని ప్రముఖ బి-స్కూల్స్‌కు పిలుపు - గోద్రెజ్ డీఈఐ (DEI) ల్యాబ్ నిర్వహిస్తున్న వైవిధ్యం, సమానత్వం, సమ్మిళితత్వం (DEI) ఆధారిత కేస్ స్టడీ పోటీ 'ఇండియా ఇన్‌క్లూడెడ్ ఆన్ క్యాంపస్' రెండో ఎడిషన్, కార్పొరేట్ ఇండియాలో మహిళల రిటర్న్‌షిప్ (తిరిగి ఉద్యోగాల్లో చేరే) కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. - ఈ పోటీలో విజేతగా నిలిచిన బృందానికి రూ.లక్ష నగదు బహుమతి లభిస్తుంది.**



హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్): గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్‌కు చెందిన వైవిధ్యం, సమానత్వం మరియు సమ్మిళితత్వ విభాగమైన గోద్రెజ్ డీఈఐ (DEI) ల్యాబ్, ప్రత్యేక కేస్ స్టడీ పోటీ 'ఇండియా ఇన్‌క్లూడెడ్ ఆన్ క్యాంపస్' రెండో ఎడిషన్‌ను తిరిగి ప్రారంభించింది. ఈ పోటీని దేశంలోని ఎనిమిది ప్రముఖ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లకు విస్తరిస్తూ, క్యాంపస్ రోడ్‌షోను ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ISB) హైదరాబాద్ క్యాంపస్‌తో ప్రారంభించ నుంది. ఈ ఏడాది కేస్ స్టడీ ఛాలెంజ్ మహిళల రిటర్న్‌షిప్ కార్యక్రమాలపై దృష్టి సారించింది. వివాహం, మాతృత్వం లేదా కుటుంబ సంరక్షణ బాధ్యతల కారణంగా కెరీర్‌లో విరామం తీసుకున్న మహిళలు తిరిగి ఉద్యోగాల్లో చేరడానికి ఉపయోగపడే ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందించాలని విద్యార్థులను ఇది ఆహ్వానిస్తోంది. 'ది మిస్సింగ్ హాఫ్, 2026' (The Missing Half) పేరుతో ఇటీవల వెలువడిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో విద్యావంతులైన మహిళల్లో 74 శాతం మంది తమ కెరీర్‌లో ఏదో ఒక దశలో విరామం తీసుకున్నట్లు తేలింది. గోద్రెజ్ డీఈఐ ల్యాబ్, హెడ్ మరియు 'క్వీరిస్తాన్' (Queeristan) రచయిత పర్మేష్ సహాని మాట్లాడుతూ... "మహిళల కెరీర్ మలుపు తిరిగినప్పుడు ఏం జరుగుతుందనే విషయాన్ని చర్చించకుండా, వర్క్‌ఫోర్స్‌లో వారి భాగస్వామ్యం గురించి మనం మాట్లాడలేము. మాతృత్వం, కుటుంబ సంరక్షణ లేదా జీవితంలో వచ్చే ఇతర మార్పుల వల్ల కెరీర్‌లో వచ్చే విరామం అనేది, తిరిగి అర్థవంతమైన పనిలోకి రావడానికి అడ్డంకి కాకూడదు. అశోకా యూనివర్సిటీ వంటి సంస్థలతో అకాడమిక్ భాగస్వామ్యాల ద్వారా మరియు మహిళలు పూర్తి ఆత్మవిశ్వాసంతో తిరిగి ఉద్యోగాల్లో చేరేందుకు అవసరమైన మార్గాలను నిర్మించడం ద్వారా, రిటర్న్‌షిప్ కార్యక్రమాలను ఎలా కొత్తగా రూపొందించవచ్చనే దానిపై మేము గోద్రెజ్ ఇండస్ట్రీస్‌లో ఆలోచిస్తున్నాం. 2025లో ప్రారంభమైన 'ఇండియా ఇన్‌క్లూడెడ్ ఆన్ క్యాంపస్' సీజన్ 1లో ఐఐఎం తిరుచ్చి, ఐఐఎం లక్నో, ఐఐఎం ముంబై మరియు ఎస్ఐబీఎం పుణె విద్యార్థులు పాల్గొన్నారు. వారు పని ప్రదేశాల్లో మహిళల సమ్మిళితత్వం మరియు ఉద్యోగాలు వదిలి వెళ్లడం (అట్రిషన్) వంటి అంశాలపై పనిచేశారు. గోద్రెజ్ ఆగ్రోవెట్‌లో జెండర్ ఇన్‌క్లూజివిటీని బలోపేతం చేయడంపై పరిశోధనాత్మక కేస్ స్టడీని సమర్పించినందుకు ఐఐఎం తిరుచ్చి విజేతగా నిలిచింది. ఆ ప్రారంభ ఎడిషన్ విజయంతో, ఇప్పుడు సీజన్ 2ను మరింత మంది మేనేజ్‌మెంట్ విద్యార్థులకు విస్తరిస్తున్నారు. మహిళల కెరీర్ నిరంతరాయంగా కొనసాగేలా సంస్థలు ఎలాంటి మార్పులు తీసుకురావాలనే దానిపై ఈసారి ఛాలెంజ్ దృష్టి సారించింది.

ఈ పోటీలో విజేతగా నిలిచిన బృందానికి రూ.1,00,000 నగదు బహుమతి లభిస్తుంది. అలాగే ఫైనల్స్‌కు చేరిన విద్యార్థులకు గోద్రెజ్ సీనియర్ నాయకత్వ బృందంతో నేరుగా మాట్లాడే అవకాశం దక్కుతుంది.

# చిన్న చిత్రాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలి



హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్): చిన్న చిత్రాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఓ అందాల రాక్షసి చిత్రాన్ని నిర్మించిన దర్శక నిర్మాత హీరో శ్రీరజ్ మెహది అన్నారు.

సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సినిమా ఇండస్ట్రీపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు తాను 2024లో అందాల ఓ రాక్షసి చిత్రాన్ని రూపొందించడం జరిగిందని ఆ సినిమా రిలీజ్ చేయడానికి థియేటర్ యజమానులు ముందుకు రావడం లేదని, డిస్టిబూటర్లు, తెలుగు సినిమా పరిశ్రమ వారు సహకరించడం లేదని ఆయన చెప్పారు 24 శాఖల మీద దృష్టి పెట్టి సినిమా తీస్తే ఆ సినిమాను కొనుగోలు చేయడానికి ఎవరూ రావడం లేదని శీను పరిషమంతా ప్రముఖుల చేతిలో కీలుబొమ్మగా మారిందని చిన్న నిర్మాతలు సినిమా తీస్తే సినిమా రిలీజ్ చేయడానికి నానా ఇబ్బందులు పడ్డ ఎవరు కొనుగోలు చేయరని ఆయన ఆరోపించారు తెలంగాణ ఫిలిం ఛాంబర్ వారు ఒక లెటర్ ఇవ్వాలంటే ముందుకు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు చిన్న నిర్మాతలు సినిమాలు తీసి రిలీజ్ చేయలేక నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని కొంతమంది చనిపోవడం కూడా జరిగిందని ఆయన తెలిపారు తన పరిస్థితి దయనీయంగా ఉందని ఎవరు కూడా ముందుకు రావడం లేదని ఓటి టి ప్లాట్ఫారం కూడా ముందుకు రావడంలేదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం తెలియజేయడానికి కొంతమంది నిర్మాతలు అంత కలిసి ప్రసాద్ ల్యాబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు తాను ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్ గా ఉండడం జరిగిందని అయినా తన పరిస్థితి బాగాలేక అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆయన తెలిపారు సినిమా పరిశ్రమ గురించి నిర్మాతల గురించి , నటుల గురించి పట్టించుకునే వారు లేరని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు తనంటే సినిమా పరిశ్రమలో శత్రువులు ఎవరూ లేరని అందరితో మంచిగానే ఉంటానని తెలిపారు సినిమా పరిశ్రమ కొంతమంది కబంధుల చేతుల్లో ఉందని ఆయన ఆరోపించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సినిమా ఫంక్షన్లకు రావడం వల్ల చిన్న చూపు కొంతమంది చూస్తున్నారని, సినిమా పరిశ్రమపై కొంతమందిని కమిటీగా వేసి చిన్న చిత్రాలు నిర్మించుకునే వారికి సినిమా థియేటర్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు

# యూనిఫాం వెనుక దాగి ఉన్న మానవీయ మూల్యం



హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన CJP ర్యాలీ హింసాత్మకంగా మారి, రాళ్ల దాడులు మరియు బారికేడ్ల ధ్వంసానికి దారితీసింది. ఈ ఘటనలో 100 మందికిపైగా పోలీసు సిబ్బంది గాయపడగా, ప్రజా ఆస్తులకు కూడా నష్టం జరిగింది. హింసకు ముందు భద్రతా సిబ్బంది అత్యంత సంయమనంతో వ్యవహరించినప్పటికీ, చివరకు వారు లక్ష్యంగా మారారు.

## సంస్థాగత రూపం వెనుక ఉన్న మనుషులు

పోలీసులను కేవలం ప్రభుత్వ ప్రతినిధులుగా కాకుండా కుటుంబాలు, భావోద్వేగాలు కలిగిన వ్యక్తులుగా గుర్తించాలి. విధి నిర్వహణలో ఉన్న వారిపై దాడులు జరగడం వల్ల అనేక మంది గాయాలతో, తీవ్ర మానసిక ఒత్తిడితో ఇళ్లకు చేరుకున్నారు. శాంతియుత నిరసన హింసగా మారినప్పుడు అది రాజ్యాంగ హక్కుల పరిధిని దాటుతుంది.

## బాధ్యత పేరిట అరాచకానికి న్యాయీకరణ

జవాబుదారీతనం కోసం పోరాటం పేరుతో చట్టవ్యతిరేక చర్యలను సమర్థించడం ప్రమాదకరం. నిజమైన సంస్కరణలు విధ్వంసం ద్వారా కాకుండా చట్టబద్ధమైన విధానాలు, పారదర్శకత మరియు నిర్మాణాత్మక సంభాషణ ద్వారా సాధ్యమవుతాయి. ప్రజా ఆస్తుల ధ్వంసం, పోలీసులపై దాడులు సమాజానికి మాత్రమే నష్టం కలిగిస్తాయి.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆత్మపరిశీలనకు పిలుపు

జంతర్ మంతర్ ఘటన ప్రజాస్వామ్యంలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను గుర్తు చేస్తోంది. భద్రతా సిబ్బందిపై హింసను సమాజం ఖండించాలి. పరస్పర గౌరవం, చట్టబద్ధ నిరసనలు మరియు శాంతియుత సంభాషణల ద్వారానే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రజల హక్కులను కాపాడే వారిని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత.

# గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన దుస్తులు, సానిటరీ మెటీరియల్ పంపిణీ




రామన్నపేట ఆగస్టు 14(వన్ నేషన్) : ఇంద్రపాలనగరం గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు పనిచేస్తున్న సిబ్బందికి నూతన దుస్తులు అవసరమైన సానిటరీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని సర్పంచ్ గర్దాసు విక్రమ్ పేర్కొన్నారు. సిబ్బంది విధులు నిర్వహించే సమయంలో రక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ నూతన దుస్తులు, గ్లౌజులు, మాస్కులు తదితర సానిటరీ సామగ్రిని అందజేసినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు సిబ్బందితో పాటు ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జయసుధ స్వామి,పంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్, వార్డు సభ్యులు కంబాలపల్లి సత్తయ్య, రాధారపు మహేశ్,వరికుప్పల స్వామి, నాగలక్ష్మిరాజు ,కప్పల మంగమ్మ రాజు, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విశిష్ట సేవలకు పోలీస్ మెడల్ కు ఎంపికైన డీఎస్పీ బి. రమేష్



హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్): దేశం పట్ల చూపిన అసాధారణ నిబద్ధత, అత్యుత్తమ శౌర్యం మరియు మచ్చలేని సేవలను గుర్తిస్తూ, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (DSP) బి. రమేష్ గారిని ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు వరించింది. 1995 బ్యాచ్ సబ్-ఇన్‌స్పెక్టర్ల (SI) విభాగానికి చెందిన అత్యంత ప్రతిభావంతుడైన అధికారి డీఎస్పీ బి. రమేష్, ప్రస్తుతం ప్రతిష్టాత్మకమైన ఈగిల్ ఫోర్స్ (Eagle Force) లో సేవలందిస్తున్నారు. మూడు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన సుదీర్ఘ కెరీర్‌లో, అత్యంత ప్రమాదకరమైన ఆపరేషన్లు మరియు చట్ట అమలు ప్రక్రియలలో ఆయన చూపిన వ్యూహాత్మక నాయకత్వం, అద్భుతమైన నైపుణ్యాలు పోలీసు శాఖలోనే ఆయన్ను ఒక రోల్ మోడల్‌గా నిలబెట్టాయి. డీఎస్పీ బి. రమేష్‌కు తన సర్వీసులో భాగంగా ఇప్పటికే లభించిన పురస్కారాల వివరాలు: 2014 లో సేవా పతకం: పోలీస్ శాఖకు ఆయన అందించిన నిరంతర, అంకితభావంతో కూడిన నమ్మకమైన సేవలకు గుర్తింపుగా దీనిని అందజేశారు. 2019 లో ఉత్కృష్ట సేవా పతకం: క్లిష్టమైన ఆపరేషన్ల సమయంలో అత్యున్నత వృత్తిపరమైన ప్రమాణాలను పాటించినందుకు గానూ ఈ పతకం లభించింది. 2021 లో ఉత్తమ సేవా పతకం: ప్రజా సేవలో చూపిన ఆదర్శవంతమైన అంకితభావం మరియు నిష్కళంకమైన రికార్డుకు గుర్తింపుగా ఈ పతకాన్ని బహూకరించారు. ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు కు ఎంపికైన సందర్భంగా శాఖకు చెందిన ఉన్నతాధికారులు మాట్లాడుతూ.. ఈగిల్ ఫోర్స్‌లో నాయకత్వానికి డీఎస్పీ రమేష్ ఒక నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. 1995లో సబ్-ఇన్‌స్పెక్టర్‌గా విధుల్లో చేరి, నేడు అత్యున్నత పతకాలు సాధించిన డీఎస్పీ స్థాయికి ఎదిగిన ఆయన ప్రస్థానం తోటి పోలీస్ సోదరులందరికీ ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. డీఎస్పీ బి. రమేష్ మాట్లాడుతూ తన కెరీర్ పొడుగునా అండగా నిలిచిన తన పైఅధికారులకు, ఈగిల్ ఫోర్స్ బృందానికి మరియు తన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడటానికి, పౌరుల రక్షణకు మరియు యూనిఫామ్ గౌరవాన్ని నిలబెట్టడానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు.

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా

## విద్యుత్ కాంతులతో మెరుస్తున్న హైదరాబాద్ మహానగరం











- ఫొటోలు: శ్రీధర్

# 22 నుండి 26 వరకు ఐదు రోజుల పాటు శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

## బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ



మల్కాజిగిరి, ఆగస్టు 14 (వన్‌నేషన్): ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి శనివారం నుంచి శ్రావణ శుద్ధ చతుర్దశి బుధవారం వరకు 22ఆగస్టు 2026 నుండి 26 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు . ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 22వ తేదీ శనివారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్విక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును. 23 వ తేదీ ఆదివారం గరుడ హోమం. 24వ తేదీ సోమవారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 25వ తేదీ మంగళవారం సుదర్శన హోమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు. 26వ తేదీ బుధవారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ , ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ , రాందాస్ సంతోష్ మాజీ సభ్యులు హేమంత్ కుమార్ ,గణేష్ (కన్నా)రవీంద్ర రెడ్డి, భక్తులు జి వి గాంధీ, కృష్ణ రెడ్డి, జీడి సంపత్, ఎస్ రాజు, వెంకటా చారి, సూర్య కుమారి , రమేష్,శారద ,తదితరులు పాల్గొన్నారు. గరుడ హోమం ఈ ఆలయంలో చాలా విశేషం సంతానం లేని వారు ఇక్కడ గరుడ హోమం పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుంది. కళ్యాణోత్సవం సేవా ఎంతో ప్రత్యేకత సంతరించుకున్నది ,కావునా భక్తులందరూ బ్రహ్మోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

# దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు పై పార్లమెంట్‌లో ప్రస్తావించాలని

## కోరిన విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర కమిటీ



హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్): హైదరాబాదులోని లకిడికపూల్ డిజిపి కార్యాలయంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ను కలిసి 2016 చట్టం పుస్తకమును అందించి చట్టం అమలు అవ్వడం లేదని ఎంపీ గారి దృష్టికి డాక్టర్ అశోక్ తీసుక వెళ్లడం జరిగింది అందుకు ఎంపీ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాలలో దివ్యాంగుల చట్టం పై మాట్లాడి దివ్యాంగులలో వెలుగులు నింపుతానని దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్ కు హామీ ఇవ్వడం జరిగింది ఆర్ పి డబ్ల్యు డి యాక్ట్ 2016 దివ్యాంగుల చట్టంలోని అంశాలు దివ్యాంగుల చట్టాన్ని షార్ట్ లో డ్రాపింగ్ చేసి ముఖ్యమైన అంశాలు పార్లమెంట్ లో ప్రస్తావించే విధంగా తమరికి కాఫీ అందజేస్తామని డాక్టర్ అశోక్ ఎంపీకి చెప్పగా ఎంపీ మళ్లీ మీతో సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పి సంబంధిత శాఖ మంత్రి తో కూడా మాట్లాడి దివ్యాంగులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కుర్షిత్ మియా. మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు దూరపల్లి దానమ్మ . సహాయ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి. రాష్ట్ర సభ్యులు గుండె శివ తదితరులు పాల్గొన్నారు.

# భట్టికి ఘనంగా స్వాగతం పలికిన గడ్డం శ్రీనివాస్



హైదరాబాద్, ఆగస్టు 14 (వన్‌నేషన్): అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకొని మన రాష్ట్రం వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క కి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో స్వగతం పలికిన డాక్టర్ గడ్డం శ్రీనివాస్ టీపీసీసీ వైస్ చైర్మన్ ఎస్సీ విభాగం అయాన మిత్ర భ్రుంధం సభ్యులు రాహుల్ కదం , వెంకటేష్ , మహేష్ మిగతా సభ్యులు. జై కాంగ్రెస్ జై భారత్ జై సంవిధాన్ జై భట్టి.

# పేద విద్యార్థులకు చేయూత నివ్వడంఅభినందనీయం

**-మాజీ జడ్పీటీసీ మంద సంజీవ రెడ్డి - ప్రభుత్వ పాఠశాలలో ఘనం గా క్రీడా దుస్తుల పంపిణీ**



**బోడుప్పల్/ ఆగష్టు 14/వన్ నేషన్:** బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ మరియు వేదిక పైకప్పు ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. సదరా న్ ల్యాండ్ హెల్త్ కేర్ సంస్థ సహకారంతో పాఠశాల వేదిక పైకప్పును ఓపెన్ చేయడం జరిగింది. అలాగే, పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థిని విద్యార్థులకు ఆ సంస్థ సౌజన్యంతో స్పోర్ట్స్ డ్రెస్సు లు (క్రీడా దుస్తులు) బహుక రించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జడ్పీటీసీ మంద సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడుతున్న సదరాన్ ల్యాండ్ హెల్త్ కేర్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ అనిల్ నిరంగల్ ను ప్రత్యేకంగా అభినందిం చారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవ కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద విద్యార్థులే చదువుకుంటార ని, వారి సంక్షేమం కోసం సమాజంలోని అందరూ ముందుకు వచ్చి సాయం అందించాలని పిలుపు ని చ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం) అశోక్ కుమా ర్, ప్రముఖులు మీసాల కృష్ణ, చక్రపాణి గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీహరి గౌడ్, సంతోష్ రెడ్డి, మనోహర్ రెడ్డి, విజయ్, శ్రీకాంత్, జగదీశ్ రెడ్డి, లడ్డు భాయ్, గోపి తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ం

# బాలాపూర్ రోడ్డులో ఘనంగా ప్రారంభమైన భరణి ట్రేడ్ ఎగ్జిబిషన్ వారి బాహుబలి ఎగ్జిబిషన్



**బాలాపూర్/వన్ నేషన్:** జిల్లెల గూడ చౌరస్తా నుండి బాలాపూర్ రోడ్ వెంకట సాయి నగర్ కాలనీలోని స్విమ్మింగ్ పూల్ సమీపంలో ఇండియన్ పెట్రోల్ బంక్ వెనుకాల భరణి ట్రేడ్ ఎగ్జిబిషన్ వారి బాహుబలి ఎగ్జిబిషన్ ఈ నెల 15వ తేదీ శనివారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్లో పిల్లలని, పెద్దలను ఆకర్షించే విధంగా బాహుబలి సినిమా సెట్టింగ్ భారీ ఎత్తున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి మొత్తం 50 షాపింగ్ స్టాల్స్ ఏర్పాటు చేసామని అన్నారు. అందులో ప్రతి ఒక్క ఐటమ్ లభిస్తుందని తెలిపారు. చిన్నవి పెద్దవి మొత్తం 15 అమ్యూజ్మెంట్ రైట్స్ ఉన్నాయని అన్నారు. మొత్తం ఈ ఎగ్జిబిషన్ 45 రోజులు ఉంటుందని అన్నారు. సమయం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ఉంటుందన్నారు. ఎంట్రీ కేవలం 50 రూపాయలు మాత్రమే అని లోపల ఉన్న వాటికి కూడా రీజనబుల్ రేట్లు ఉంటాయని అన్నారు. ఒక 50 రూపాయలు ఎంట్రీతో అంతులేని ఆనందం సంతోషం కుటుంబ సమేతంగా సందడి సందడిగా మంచి అనుభూతిని పొందుతారని అది మా 100% గ్యారంటీ అని హామీ ఇచ్చారు. కావున ఈ చక్కటి అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల కేటాయింపు నిష్పక్షపాతంగా జరగాలి

**- సీనియారిటీ ఆధారంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎంఆర్ఓకు వినతి**

**కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 14 (వన్నేషన్):** కూకట్పల్లి మండల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరుతూ సీనియర్ జర్నలిస్టులు మండల రెవెన్యూ అధికారి అశోక్కుమార్ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల కేటాయింపులో అర్హత, సీనియారిటీ, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం పారదర్శకంగా కేటాయింపులు చేపట్టాలని కోరారు. ఏ విధమైన రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ను కలిసి ఇదే విషయం పై వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

### సీనియారిటీ ఆధారంగా పరిశీలిస్తాం: ఎంఆర్ఓ

వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఆర్ఓ అశోక్కుమార్ స్పందిస్తూ.. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని తెలిపారు. అర్హత, సీనియారిటీ, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రక్రియను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు.

### సీనియర్ జర్నలిస్టులు పాల్గొనడం

ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కట్టెల మల్లేష్, సి.హెచ్. రామారావు, మండపాక కళ్యాణ్ చక్రవర్తి, దాదె వెంకట్, ఎం.ఎస్. ఆనంద్రావు, అంబటి వెంకట్, జంగాల నాగార్జున, బి. శంకర్ పాల్గొన్నారు.



కూకట్పల్లి ఎంఆర్ఓ అశోక్కుమార్కు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ జర్నలిస్టులు.






# వివాదాల్లేని భూములను.. 22ఏ నుంచి తొలగిస్తాం

(1వ పేజీ తరువాయి)

ఉత్తమ్కుమార్రెడ్డి, శ్రీధర్బాబు, వివేక్లతో ఉపసంఘంతోపాటు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. 2047 విజన్ను ఆవిష్కరించినట్లే.. రక్షణ, ఏరోస్పేస్, ఫార్మా రంగంలో పెట్టుబడుల స్వీకరణకు వీలుగా దీనిపై దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు, కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

మద్దతు ధరతోపాటు బోనస్ ఇచ్చేందుకు ఏడు సన్నవడ్ల రకాలను సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. "దీనికోసం ఇప్పటికే రైతాంగానికి విత్తనాలు కూడా సరఫరా చేశాం. ఏడు వడ్ల రకాలను వ్యవసాయ శాఖ వద్ద రిజిస్టర్ చేసుకున్న వారినుంచి ఆయా రకాలను సేకరించేందుకు మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇవ్వాలని నిర్ణయించాం. ఆ ఏడు రకాల సాగును పెంచడానికి రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని తీర్మానించింది" అని పొంగులేటి వెల్లడించారు.

# పట్టణాలు, గ్రామాల్లో తాగునీటికే పెద్దపీట!

(1వ పేజీ తరువాయి)

కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. ఈ రెండు కాలువలకూ మంచి పేర్లు సూచించాలని అధికారులను కోరారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాలను పర్యాటకంగానూ తీర్చిదిద్దాలన్నారు. గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు, కృష్ణా డెల్టాకు అవసరమైనంత మేర తీసుకెళ్లేందుకు ఆస్కారం ఉందని.. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. డేటా సెంటర్లకు మొత్తంగా మూడున్నర టీఎంసీలు సరిపోతాయని, అయినా ఈ విషయంలో కొందరు లేనిపోని విమర్శలు, దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జల వనరుల శాఖ అధీనంలో ఉన్న భూములను సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సీఎం ఆదేశించారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**